# కరీంనగర్ జిల్లా రాజ పత్రము

# The Karimnagar Dist. Gazette

## PART – I EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY


| No. 03 | KARIMNAGAR | Date : 09-03-2016 |
|---|---|---|


## NOTIFICATION BY GOVERNMENT

### నగర పంచాయితీ కార్యాలయము, హుజురాబాద్
### జిల్లా, కరీంనగర్

తేదీ: 09.03.2016.

ఫైలు నెం. ఎ/760/2014

**ఆస్తి పన్ను విధింపు – ఇంటి అద్దె పై పన్ను రేటు నిర్ణయించిన వివరములు**

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టము - 1965లోని సెక్షన్ 81(1), 81(2), 85(1), 85(3) మరియు 87/(4) ప్రకారముగా నగర పంచాయితి, హుజురాబాద్ కౌన్సిల్ తీర్మానము నెం. (61) తేదీ: **10.10.2014** క్రమముగా తేదీ: **01.04.2015** నుండి భవనములు మరియు స్థలముల మీద ఆస్తి పన్ను వాటి సంవత్సరము అద్దె విలువపై ఈ దిగువ తెలిపిన శాతములలో అద్దె నిర్ణయించనైనది. ఇట్టి అద్దె విలువపై ప్రతిపాదిత ఆస్తి పన్ను శాతమును పత్రిక ప్రకటన ద్వారా సాధారణ ప్రజలకు తెలియపరచి మరియు వారి నుండి అభ్యంతరములు తీసుకొని తిరిగి కౌన్సిల్ తీర్మానము నెం. 82A, తేదీ: **14.11.2014** ద్వారా ఆమోదించనైనది.

ప్రజల అభ్యంతరములు పరిశీలించి కౌన్సిల్ వారు నివాసేతర భవనములకు 30.60% నుండి 25% సవరిస్తూ, కౌన్సిల్ తీర్మాణము నెం. 327, తేదీ: **31.12.2015** ద్వారా దిగువ చూపబడిన విధముగా తీర్మానించనైనది.

| ఆస్తిపన్ను స్వభావము | సంవత్సరపు అద్దె విలువలో ఆస్తిపన్ను విధించుటకు ప్రతిపాదించబడిన శాతము | |
|---|---|---|
| | నివాస భవనములు | నివాసేతర భవనములు |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 12.00% | 15% |
| నీటి పన్ను | 3.15% | 4% |
| డ్రైనేజీ పన్ను | 3.00% | 2% |
| స్కావెంజింగ్ పన్ను | 2.00% | 2% |
| లైటింగ్ పన్ను | 3.00% | 2% |
| మొత్తము | 23.15% | 25% |

Contd...2

Scanned by CamScanner

వ్యవసాయ పనులకు ఉపయోగించని మరియు భవనములకు చుట్టు ప్రక్కల లేని భూముల మీద (ఖాళీ స్థలములు) వాటి మూలధనములో దిగువ తెలిపిన శాతము ఆస్తిపన్ను విధించుటకు పై తీర్మానము ద్వారా ఆమోదించడమైనది.

| ఆస్తి పన్ను స్వభావము | మూలధనము విలువలో విధించబడు ఆస్తిపన్ను శాతము |
|---|---|
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 0.10% |
| నీటి పన్ను | 0.04% |
| డ్రైనేజీ పన్ను | 0.02% |
| స్కావెంజింగ్ పన్ను | 0.02% |
| లైటింగ్ పన్ను | 0.02% |
| మొత్తం | 0.20% |

పైన తెలిపిన పన్ను విధింపు వివరములు పట్టణ ప్రజలకు తెలియచేయుటకు శ్రీయుత జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారి ఆమోదముతో గెజిట్ / ప్రకటన ద్వారా తెలియపరచుటకు సమర్పించడమైనది. మరియు పత్రిక ప్రకటన ద్వారా ఇట్టి విషయము తెలియపరచనైనది.

సం/-
కమీషనర్
నగర పంచాయితీ, హుజురాబాద్.

Published by Dist. Collector, Karimnagar

Scanned by CamScanner